"మూర్తీ! డాక్టరు జయచంద్ర మన రవిలా లేడూ!" అన్నాడు రాజారావు.

క్షణకాలం స్నేహితుడు అంటున్నదేమిటో అర్థంకాలేదు రమణమూర్తికి.

"ఏమిటీ! డాక్టరు జయచంద్ర..." మన రవిలా వున్నాడు".

'రవా?' రమణమూర్తి ముఖం వెలవెల బోయింది! నువ్వు ఇంకా వాడిని మర్చిపోలేదా రాజా!" బాధగా అన్నాడు.

'మరుపా!' పేలవంగా నవ్వుతూ—" అది ఈ శరీరం వున్నంతవరకూ సాధ్యం కాదురా!" అన్నాడు కొడుకుని తలచుకోగానే రెండు కళ్ళూ నీటితో నిండిపోయాయి.

తీసుకుంటాడో! మళ్లీ ఏ ఆవేశానికి లోనవుతాడో... అనుకుంటూ మౌనంగా వుండిపోయాడు!

రాజారావు మనస్సులో కొడుకు రవి మెదిలాడు పదిహేనేళ్ళ క్రితం ఇల్లు వదిలి వెళ్లిన రవి తిరిగి ఇలా డాక్టరుగా ప్రత్యక్షం కావడం సంభవమేనా?"

నిజం ఎలా తెలుస్తుంది?

ఆలోచిస్తుండగానే ఆయన కళ్లు మూతలుపడ్డాయి.

* * *

దాదాపు పదిహేడేళ్ల క్రితం—

అప్పటికి రవికి ఏడేళ్ళు—

రాజారావు భార్య కోమలి నాలుగేళ్ల క్రితం. కొడుకుని— భర్తని వదిలి సినిమా వ్యామోహంలో బొంబాయి వెళ్లిపోయింది.

అప్పటికి రవికి వయస్సు మూడేళ్ళు—

భార్య అలా అనుకోకుండా ఇంటినుండి వెళ్లిపోవడంతో రాజారావు షాక్ తిన్నట్లయ్యాడు.

జీవితం మీద ఆసక్తిపోయి కొడుకే లోకంగా బ్రతకసాగాడు. రవికి వయసు పెరుగుతున్నకొద్దీ తల్లిపై ఆరాటం ఎక్కువకాసాగింది

# ఆశ ఆకాశమంత

—విన్నకోట సుశీలాదేవి

మూర్తీ! ఆనాడు నేను చేసిన పొరపాటువలన రవిని శాశ్వతంగా దూరం చేసుకున్నాను. ఒకగానొక్క కొడుకుని పోగొట్టుకుని కుమిలిపోతున్నాను. నావంటి దురదృష్టవంతుడు ఈ ప్రపంచంలో వుండడురా. రాజారావు గుండె దుఃఖంతో ఎగసిపడుతోంది. ఆయాసంతో చెప్పుతున్నాడు!

రమణమూర్తి స్నేహితుడు ప్రక్కన కూర్చుని— "కుంచెం మీద రాస్తూ" ఆవేశం తెచ్చుకోకురా! నీకసలే ఒంట్లో బాగాలేదు" అన్నాడు.

అప్పుడే రౌండ్సుకొచ్చిన డాక్టర్ జయచంద్ర గుండె పట్టుకుని ఆయాసపడుతున్న రాజారావుని చూసి దగ్గరకొచ్చాడు.

"ఏం జరిగింది? ఏ విషయం గురించి తీవ్రంగా ఆలోచించకూడదు చెప్పా!" అంటూ నర్సుని పిలిచి ఇంజక్షన్ ఇచ్చాడు.

రమణమూర్తి జయచంద్ర వైపే చూస్తున్నాడు "రాజారావు అన్నట్లు ఈ డాక్టరుకి రవి పోలికలు [illegible] మనస్సే వున్నట్లు [illegible]

[illegible]

చూస్తున్నాడు. ఆ కళ్ళు నిజంగా కొడుకుని చూసినంత ఆప్యాయతతో వెలిగిపోతున్నాయి!

అది చూసి రమణమూర్తి నిట్టూర్చాడు.

పాపం... రాజారావు నిజంగానే దురదృష్టవంతుడు. జీవితంలో మనిషి పొందే కనీస సుఖాలు పొందలేకపోయాడు. అన్ని విధాలా ఓడిపోయాడు.

డాక్టరు జయచంద్ర రాజారావు భుజంమీద చెయ్యివేసి... "కొద్దిసేపట్లో నిద్రవస్తుంది! హాయిగా పడుకోండి. నేను మళ్ళీ సాయంత్రం వస్తాను" అని వెళ్ళిపోయాడు.

"మూర్తీ ఇప్పుడు పరీక్షగా చూశావుగా అచ్చు మన రవిలా లేడూ!" అన్నాడు రాజారావు.

రమణమూర్తి దానికి సమాధానం చెప్పలేకపో[illegible] 'ఏం' అంటే... అతడు ఏ విధంగా

"నాన్నా! అమ్మేదీ? ఎక్కడుంది? నన్ను అమ్మదగ్గరకు తీసుకెళ్లవా?" అంటూ తరచు అడిగేవాడు.

ఏం చెప్పాలో తెలీక— 'మీ అమ్మ వేరే వూళ్ళో వుంది! వస్తుంది" అంటూ అప్పటికి ఏవో మాటలు చెప్పి రవిని తాత్కాలికంగా మరిపించగలిగినా— వాడి మనసులో నుండి తల్లి రూపాన్ని పూర్తిగా తొలగించలేకపోయాడు.

ఒకరోజు—

రాజారావు ఆఫీసునుండి వచ్చేసరికి రవి ఒంటరిగా ఏడుస్తూ కూర్చుని వున్నాడు.

రాజారావు కంగారుపడ్డాడు.

కొడుకుని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని—

"ఎందుకు రవీ! ఏడుస్తున్నావ్! ఏకేం కావాలి? చెప్పు! క్షణాల మీద తీసుకొచ్చి ఇస్తాను" అంటూ అనునయించాడు"

రవి తండ్రి ముఖంలోకి చూస్తూ! ఏమడిగినా ఇస్తావా?" అన్నాడు!

"ఓ! తప్పకుండా!" రాజారావు మాటిచ్చాడు.

"నాకు అమ్మ కావాలి!" అన్నాడు రవి.



ఆ మాట వినగానే తండ్రి ముఖం పాలిపోయింది!

మనసులో బాధపడ్డాడు!

"రవీ! అమ్మ గురించి మాట్లాడవద్దని చెప్పానా ? లేదా" కోపం తెచ్చుకుంటూ అన్నాడు.

"అది కాదు నాన్నా! వచ్చే నెలలో మా స్కూల్లో 'మదర్స్‌డే' అనే ఫంక్షన్ వుంది! ఆరోజు పిల్లలందరూ వాళ్ల అమ్మల్తో కలిసి రావాలి! మా టీచరు మా టీచరు అందరికీ వాళ్ల అమ్మల పేర్లు వ్రాసి ఇన్విటేషన్లు ఇచ్చింది! కానీ నాకే ఇవ్వలేదు... తెలుసా!"

ఆ మాటలంటోంటే రవి కళ్లనుండి నీళ్లు జారాయి!

కొడుకు ఏడుపు చూడగానే రాజారావుకు కూడా దుఃఖం వచ్చింది.

"బాబూ! రవీ ఏడవకురా" అన్నాడు ప్రేమగా ముఖం తుడుస్తూ—

నాన్నా! నాకు అమ్మ కావాలి! వచ్చే నెలలోపల కావాలి" అన్నాడు ఖచ్చితంగా.

"అలాగైతే! నువ్వు లేచి పాలు తాగు" అంటూ మాటమార్చేశాడు రాజారావు.

రవి ఆనందంగా గెంతుకుంటూ లోపలకు వెళ్లాడు!

రాజారావు మాత్రం విచార సాగరంలో మునిగి పోయాడు! నెలలోపల రవికి అమ్మని తీసుకురావడ మెలా? తననింత సంకటస్థితిలో వదిలిన భార్య మీద మొదటిసారిగా విపరీతమైన కోపం కలిగింది!

* * *

"నాన్నా! రేపే మదర్స్‌డే అమ్మ ఇంకా రాలేదే?" రవి ఆ ఉదయం నుండీ మొదలుపెట్టాడు!

రాజారావుకేం చెప్పాలో తోచలేదు. ఆరోజేదో మాటమార్చేశాడు! కానీ మళ్లీ ఇటువంటి పరిస్థితి వస్తుందనుకోలేదు!

"నువ్వు ముందు స్కూలుకెళ్లు. తర్వాత చూద్దాం" అన్నాడు!

"వుహూ... అమ్మ వస్తేనే స్కూలు కెడతా!" అంటూరవి పట్టుపట్టాడు!

రాజారావుకు ఆఫీసు టైమవుతోంది!

కొడుకు ధోరణి అతనికి కోపం కలిగించింది!

"వెధవా! వేలెడున్నావో లేదో! నీకింత పట్టుదలా" అంటూ రెండు దెబ్బలు వేశాడు!

అసలే తిక్కగా వున్నాడేమో? రవి వెంటనే పెద్దగా ఏడుపు మొదలుపెట్టాడు.

ఆరోజు స్కూలుకెళ్లలేదు!

అన్నం తినలేదు!

రోజల్లా ఏడుస్తూనే వున్నాడు!

'సాయంత్రానికి సర్దుకుంటాడులే' అనుకుంటూ పని పిల్లని కాపలా పెట్టి రాజారావు ఆఫీసుకెళ్లాడు!'

కానీ సాయంత్రం రాజారావు వచ్చేసరికి రవి జ్వరంతో ఒళ్లెరగకుండా పడుకుని వున్నాడు!

అది చూసి రాజారావు కంగారుపడిపోయాడు!

"కొడుకు జ్వరానికి తనే కారణం! ఉదయం వాడినలా కొట్టకుండా వుండాల్సింది! వాడిని తిట్టి— కొట్టి— ఆ పసి మనసుని, ఎంతో బాధించాను! నాకు బుద్ధిలేదు" అంటూ తనని తాను నిందించుకుంటూ డాక్టరు దగ్గరకు పరుగెట్టాడు!

ఆ రాత్రి రవికి జ్వరం బాగా ఎక్కువైంది! కలవరింతలు కూడా మొదలెట్టాడు!

"నాన్నా! రేపే మదర్స్‌డే! నాకు అమ్మ కావాలి! అమ్మని ఒక్కసారి చూపించవూ" ఆ జ్వరంలోనే ఏడవసాగాడు.

అది వింటున్న రాజారావు హృదయం ద్రవించి పోయింది!

కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

"బాబు కోరిక తీర్చకపోతే వాడు కోలుకోవడం చాలా కష్టం" అన్నాడు డాక్టరు!

అప్పుడే వచ్చిన రాజారావు స్నేహితుడు రమణ

మూర్తి కూడా అదే అన్నాడు!

"కనీసం వాళ్ల అమ్మ ఫోటో అయినా చూపిస్తరా"

"ఫోటోలేమీ లేవు" అన్నాడు పొడిగా.

'అలాగా' క్షణం ఆలోచించి— ఇప్పుడే వస్తాను" అంటూ బయటికెళ్లి మళ్లీ అరగంటలో తిరిగొచ్చాడు!

"ఇదుగో! ఈ ఫోటో చూపించు!" అంటూ రాజారావుకి ఇచ్చాడు"

అది చూసి ఆశ్చర్యపోతూ "ఇదెక్కడిది?" అడిగాడు.

"నాకు తెలిసిన ఫోటో స్టూడియో నుండి తెచ్చాను. ఎలా వుంది?"

"బాగానే వుంది! కానీ ఎందుకు తెచ్చావ్!"

"రవికి చూపించి— ఆమె వాడి తల్లని చెప్పు!"

అని విని తెల్లబోయాడు రాజారావు!

"వద్దురా! మూర్తీ! ఈమె ఎవరో! ఏమిటో? రవిని మోసం చేయడం మంచిది కాదు".

"మోసం ఏముందిరా! ఈమే మీ అమ్మ! కానీ ఇప్పుడు లేదని చెప్పు! రవి జ్వరం నుండి పూర్తిగా కోలుకోగానే అసలు నిజం చెప్పెయ్! ప్రస్తుతానికి దీన్ని చూపించి ఈ గండం గట్టెక్కించు" నువ్వు ఆలోచిస్తూ కూర్చుంటే రవి మనకు దక్కడు" అన్నాడు!

ఆ చివరి మాటకు రాజారావు మెత్తబడ్డాడు!

రవిని బ్రతికించుకోవడం కోసమైనా ఆ ఫోటో చూపించాలనుకున్నాడు!

రవి మంచం దగ్గరికెళ్లి "రవీ?" అని పిలిచాడు.

రవి మెల్లగా కళ్లు తెరిచాడు!

తండ్రిని చూడగానే— నాన్నా! అమ్మని చూపించవా!" అనడిగాడు.

రాజారావు చటుక్కున ఫోటో తీసి "ఇదుగో చూడు మీ అమ్మ" అన్నాడు.

రవి ఆత్రంగా ఆ ఫోటో తీసుకుని చూశాడు. "అమ్మ చాలా బాగుంది నాన్నా!" అన్నాడు ఆనందంగా!

కొడుకు ముఖంలోని వెలుగుని చూసి సంతోషించాడు రాజారావు. రవి ఆ ఫోటోని చాలాసేపు చూసి ప్రక్కన పెట్టుకున్నాడు! ఆ ఫోటో తీసి రమణమూర్తికి ఇవ్వబోయాడు రాజారావు!

"అప్పుడే! తియ్యకు! వాడిని బాగా కోలుకోనియ్" అన్నాడు రమణమూర్తి!

* * *

రెండ్రోజుల్లోనే రవి పూర్తిగా కోలుకున్నాడు! ఆ ఫోటో తలక్రిందే పెట్టుకుని మాటిమాటికీ చూసుకోసాగాడు!

"ఇన్ని రోజులూ అమ్మ ఫోటో కూడా లేదని చెప్పాడు నాన్న! మరి ఇప్పుడెలా వచ్చింది? అమ్మంటే నాన్నకు బొత్తిగా ఇష్టంలేదు! అందుకే ఇంట్లోంచి తరిమేసి వుంటాడు! తనెళ్లి అమ్మని వెతికి తీసుకురావాలి! నాన్న వద్దన్నా అమ్మని తీసుకొచ్చి తన దగ్గరే వుంచుకుంటాడు" అనుకుంటూ రవి ఫోటో వెనక్కి తిప్పి చూశాడు. వెనకవైపు— 'సుజాత, విజయవాడ' అనివుంది.

'ఓ! అమ్మ పేరు సుజాత. చాలా బాగుంది! అమ్మ విజయవాడలో వుందన్నమాట. విజయవాడ తనకు తెలుసు! ఒకసారి నాన్నతో కలిసి వెళ్లాడు. అక్కడికెళ్లి ఈ ఫోటో చూపిస్తే ఎవరైనా చెప్తారు!" అనుకున్నాడు రవి.

మర్నాడు—

రాజారావు ఆఫీసుకెళ్లగానే— పనిపిల్లకి ఒక కాగితం ఇచ్చి తండ్రి రాగానే ఇమ్మని చెప్పాడు రవి—

"నువ్వెక్కడికి వెళుతున్నావ్. నీకింకా జ్వరం తగ్గలేదుకదా!" నాన్నగారికి తెలిస్తే వూరుకోరు!" అంది.

"ఫ్రెండింటికి; ఇప్పుడే వచ్చేస్తా!" అని రవి ఇంటినుండి బయలుదేరాడు!

* * *



## అలవాటు

"ఏమోయ్ మూర్తీ! మేనేజర్‌గారు వస్తున్నారు. మేలుకో.. మేలుకో"

"నువ్వేం కంగారుపడకు. ఆయనకి నిద్రలో నడిచే అలవాటుందిలే".

— కొత్తూరి కావ్యశ్రీ (నాగారం)

సాయంత్రం రాజారావు రాగానే పనిపిల్ల చీటీ ఇచ్చింది.

రాజారావు ఆత్రంగా విప్పి చదువుకున్నాడు.

"నాన్నా! నేను అమ్మని తీసుకురావడానికి వెళుతున్నా. త్వరలోనే అమ్మతో వస్తా! నాకోసం బెంగపెట్టుకోకు రవి.

అది చదవగానే రాజారావుకు స్పృహ తప్పినట్లయింది.

క్షణంలో చైతన్యం తెచ్చుకుని బయటకు పరుగెట్టాడు!

స్నేహితుడు రమణమూర్తితో కలిసి ఊరంతా గాలించాడు!

పోలీసు రిపోర్టు ఇచ్చాడు! పేపర్లో వేయించాడు!

ఏం ప్రయోజనం లేకపోయింది!

రోజులు గడుస్తున్నా— రవి జాడ తెలీలేదు!

* * *

ఆ సంఘటన జరిగి దాదాపు పదిహేడేళ్లయింది!

రాజారావు ఇన్నాళ్ళూ జీవచ్ఛవంలా బ్రతికాడు! రవి వెళ్లిపోయాక ఆ దుఃఖంలో ఆఫీసు పని సరిగ్గా చేయలేకపోయాడు. పై అధికారి తిట్లు ఎక్కువ అవడంతో విసిగిపోయి ఉద్యోగానికి రిజైన్‌చేశాడు!

ఇంటికీ— నిద్రకీ దూరమయ్యాడు!

రెండుసార్లు ఆత్మహత్యాప్రయత్నం చేశాడు!

కానీ రమణమూర్తి చొరవగా ఆ ప్రయత్నాలు ఆపి అటువంటి పనులు చేయొద్దని రాజారావు దగ్గర మాట తీసుకున్నాడు! అతనే ఒక వంటామెను కుదిర్చాడు!

అప్పటినుండే వంటావిడ పెట్టింది తినడం— మిగిలిన సమయాల్లో పుస్తకాలు చదువుకోవడం— అదీ అతని దినచర్య!

గుమ్మం దాటి బయటికొచ్చి కొన్నేళ్లయింది!

యాభైఏళ్లకే డెబ్బైఏళ్ళ వృద్ధుడిలా వున్నాడు!

రమణమూర్తి అప్పుడప్పుడు వచ్చి అతని యోగక్షేమాలు కనుక్కుంటాడు!


తన స్నేహితుడు జీవితం ఇలా కావడానికి తనే



## దటీజ్ 'కోడి'

'పోలీస్ లాకప్' చిత్రం విజయం కేవలం దర్శకుడి విజయంగానే భావించాలి. ఎందుకంటే విజయశాంతితో పోలీసు పాత్ర వేయించడం గొప్పకాదు. అందుకు కంట్రావర్సీ పాత్ర క్రియేట్ చేసి, డ్రామా బిల్డప్‌చేసి, పోలీసు పాత్ర ద్వారా 'సొల్యూషన్' చెప్పించడం కోడి మేధ శక్తి నిదర్శనం!

— సాయిరాం





## హాస్యవాసి

"ఒంట్లో బాగోనప్పుడల్లా ట్రీట్‌మెంట్‌కి ఆ డాక్టర్ రావ్‌గారి దగ్గరకు వెళ్తున్నావ్. ఆయనకి వుమనైజర్ అని పేరుంది. జాగ్రత్త చెలీ!"

"ఆయన హస్తవాసి మంచిది డాడీ. నెలనెలా నాకెంతో ఇబ్బంది పెట్టే మూడు రోజుల ఇబ్బంది లేకుండా చేసారు నాకు!"

"ఆ..!"

— కె. శారాణి,
(కన్నాపురం).

కారణమని రమణమూర్తి కుమిలిపోతుంటాడు! ఏ చిన్న పిల్లాడిని చూసినా రవి గుర్తుకు వచ్చి రవి ఇల్లు వదిలి వెళ్లిపోవడానికి తనే కారణమని దుఃఖిస్తాడు.

రాజారావు స్నేహితుడిని ఓదారుస్తూ అంతా నా పొరపాటురా! వాడికి తన తల్లి చనిపోయిందని చెప్పి వుంటే బాగుండేది! ఇంత చదువుకుని పిల్లల మనస్సు గ్రహించలేకపోయాను! వాడు అమ్మగురించి అడిగినప్పుడల్లా కసిరీ తిట్టీ కొట్టానే కానీ— వాడికి మెల్లగా నచ్చజెప్పి వాడి మనస్సు మార్చలేకపోయాను. అంతా నా దురదృష్టం" అంటూ రాజారావు దుఃఖపడేవాడు!

ఈ విధంగా తరచూ స్నేహితులిద్దరూ రవిని తలుచుకుని— బాధపడేవారు!

ఈమధ్య రమణమూర్తి స్నేహితుడి ముందు రవి పేరు ఎత్తి అతన్ని బాధించడం మానేశాడు! దాని వలన స్నేహితుడు మనసులో వేదన పడటం తప్ప ప్రయోజనం ఏముంది?' అనుకున్నాడు.

ఇంతలో అనుకోకుండా రాజారావుకు హార్ట్ ఎటాక్ రాగా— హాస్పిటల్లో చేర్పించాడు రమణమూర్తి!

"ఎందుకురా నాకీ వైద్యం! ఎంత త్వరగా చనిపోతే— అంత హాయి! నేను బతికి వుండి ప్రయోజనం ఏముంది?

ఇంకెవరికోసం బతకాలి?" రాజారావు ఆవేదనగా అన్నాడు!

"రాజా! అలా అనకు మరి నాకోసం బతకాలి!" అంటూ అతడిని వారించాడు!

అప్పుడే జయచంద్ర డాక్టరుగా ప్రత్యక్షమై— రాజారావు మనస్సులో మళ్లీ సంచలనం కలిగించాడు!

* * *

"రాజా! రేపు నేను వూరు వెడుతున్నాను" ఒక వారంలో వస్తాను!

రాజారావు ఆరోజే హాస్పిటల్‌నుండి డిశ్చార్జ్ అయ్యాడు. కారులో ఇంటికి తీసుకొస్తూ అన్నాడు రమణమూర్తి.

ఆ మాటల్తో రాజారావు ముఖం చిన్నబోయింది!

"అదేమిట్రా! రేపు జయచంద్రతో మాట్లాడి.. అతని పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకుంటానన్నావుగా!"

రమణమూర్తి నవ్వి—

"మళ్ళీ వస్తాగా! రాగానే మాట్లాడతా! అంతలోనే నీ కొడుకు ఎక్కడకు పారిపోడులే" అన్నాడు.

"కొడుకు" అన్నమాట రాజారావులో తీవ్ర స్పందన కలిగించింది! నిజంగా అతడు తన కొడుకే అయితే..." అంతకంటే అదృష్టం ఏముంటుంది?

జయచంద్ర గురించి త్వరగా తెలుసుకోవాలని వుంది! ఇప్పుడే రమణమూర్తి వూరువెళ్లాల్సి రావడం బొత్తిగా ఇష్టంలేకపోయింది రాజారావుకు!

జయచంద్ర వివరాలు తెలుసుకోడానికి ఇంకా వారం ఆగాలి. అది తనకు సాధ్యమా!... నిశ్చల తటాకంలో రాయివేసినట్లు ఈ సంఘటన తనలో తీవ్ర సంచలనం కలిగించింది.

జయచంద్ర తనకి ఇన్నేళ్ల తర్వాత తన కొడుకుగా కనబడటం తన అదృష్టమా.

అడవిలోకి అకాల వసంతం వచ్చినట్లుంది.

ఎడారిలోకి ఏరు పారినట్లుగా వుంది.

తన కల నిజమైతే—

జయచంద్ర తన కొడుకైతే—

కారు చిన్న కుదుపుతో ఆగింది.

రాజారావు ఈ లోకంలోకి వచ్చాడు.

రాజా! ఏమిట్రా ఆలోచిస్తున్నావ్! ఇల్లొచ్చిందిరో" అన్నాడు రమణమూర్తి.

రాజారావు చిన్నగా నిట్టూరుస్తూ— కారు దిగాడు.

* * *

పదిరోజుల తర్వాత వూరునుండి వచ్చాడు రమణమూర్తి.

"వారంలోగా వస్తానన్నావ్! ఇన్ని రోజులు చేశావే!' నీకోసం ఎంత ఆశగా ఎదురుచూస్తున్నానో తెలుసా!" అన్నాడు రాజారావు".

"సారీ! అనుకోకుండా వుండిపోయాను! నీ బాధ తెలుసులే. నేనివ్వాళే జయచంద్ర దగ్గరకు వెడుతున్నా! మళ్లీ సాయంత్రం వస్తాలే!" అంటూ రమణమూర్తి స్కూటర్ మీద బయలుదేరాడు!

"ఏయ్ మూర్తీ! అతనితో ఏం మాట్లాడతావ్! ఇలారా" రాజారావు పిలుస్తుండగానే రమణమూర్తి స్కూటర్ స్టార్టు చేసుకుని వెళ్లిపోయాడు!

అలా వెళ్లినవాడు గంటలో తిరిగొచ్చాడు!

"రాజా! జయచంద్ర పెంపుడు తల్లి అమెరికాలో వుందిట! ఆమెకు ఒంట్లో బాగాలేదని ఫోన్‌వస్తే అర్జంటుగా అమెరికా వెళ్ళాడుట!"

అది వినగానే రాజారావుకు ఎంతో నిరాశ కలిగింది!

"మళ్ళా ఎప్పుడు వస్తాడు?"

"త్వరలోనే రావచ్చు!"

క్షణం ఆగి అడిగాడు రాజారావు— "జయచంద్ర పెంపుడు తల్లి అంటున్నావ్! అతనికి స్వంత తల్లి లేదా?"

"పిల్లలు లేకపోతే అతని తల్లిదండ్రులు జయచంద్రని పెంచుకున్నారుట— ఇక అంతకంటే వివరాలు ఎవ్వరూ చెప్పలేకపోయారు. జయచంద్ర అమెరికానుండి వస్తేగాని నిజం బయటపడదు!" అన్నాడు రమణమూర్తి.

రాజారావు చిన్నగా నిట్టూర్చాడు.

జయచంద్ర ఎప్పుడు వస్తాడో?

నిజం ఎప్పటికి తెలుస్తుందో!

అతడిని కొడుకుగా కలుసుకునే అదృష్టం తనకు వుందో? లేదో?

"రాజా! నేను ఆఫీసు పని మీద బెంగుళూరు వెళ్లకుండా వుంటే— జయచంద్ర విషయం తేలిపోయేదేమో?"

రమణమూర్తి విచారంగా అన్నాడు.

"పోన్లేరా! అతడు త్వరలోనే అమెరికానుండి వస్తాడుగా! ఇన్నాళ్లూ ఆగాం కదా! కొద్దిరోజులు ఓపిక పట్టలేనా? నువ్వేం బాధపడకు" మనసులో దుఃఖం దాచుకుని— లేని నవ్వు తెచ్చుకుంటూ అన్నాడు రాజారావు!

అలా అంటున్న రాజారావుని చూసి తప్పుచేసినట్లు తలొంచుకున్నాడు రమణమూర్తి.

జయచంద్ర అమెరికానుండి ఇక ఎప్పటికీ రాడనీ— అక్కడే శాశ్వతంగా వుండిపోతాడనీ విషయం రాజారావుతో చెప్పలేదు. తను సకాలంలో జయచంద్రతో మాట్లాడివుంటే నిజం ఎప్పుడో బయటపడేది! తను ఎప్పటికప్పుడు వాయిదా వేయడం వలన ఈ అనర్థం జరిగింది!

ఇది తను చేసిన రెండో పొరపాటు.

ఈ విషయం చెప్తే రాజారావు ఏమైపోతాడో? అనే భయంతో నిజం దాచాడు!

ఆ నిజం తెలీని రాజారావు జయచంద్ర అమెరికా నుండి ఎప్పుడు వస్తాడా! అని అతనికోసం ఆశగా ఇంకా నిరీక్షిస్తూనే వున్నాడు!

